క్లుప్తంగా

విద్యార్థులకు అభినందన



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చిలుకూరు : కోదాడ పట్టణంలో నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీరామ్, ఆదిత్య సైన్స్ ఎగ్జిబిటు ప్రదర్శించి జిల్లాలో ద్వితీయ స్థానం సాధించారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను హెచ్‌ఎ, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

నేరేడుచర్ల : మండలంలోని పత్తేపురం గ్రామ రెవెన్యూ శివారులో గల సర్వే నెంబర్ 94, 95, 96, 97, 98లో ప్రభుత్వ భూమితో పాటు ఎన్ఎస్పీ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు నేరేడుచర్ల తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకొని చేపల చెరువు తవ్వారని, కోళ్ల ఫారం ఏర్పాటు చేయబోతున్నారని, ఆ భూమిని సర్వే చేయించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, యడవల్లి చంద్రయ్య, రాజేష్, నాగార్జున ఉన్నారు.

సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన

మఠంపల్లి : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మఠంపల్లి ఎస్సై పి.బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు కళా బృందం సభ్యులతో కలిసి ఆయన సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంక్, ఆధార్, ఏటీఎం, ఓటీపీల సమాచారం ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది, కళా బృందం పాల్గొన్నారు.


అన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని మున్నూరుకాపు సత్రం అభివృద్ధికి సహకరించాలని ఆ సంఘం కమిటీ కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు, కోల నాగేశ్వరరావు కోరారు. అన్నదాన సంత్రంలోని అదనపు గదుల నిర్మాణం పనులకు శనివారం వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అప్పారావు, నాగేశ్వరరావు, స్వామి, విజయ, విజయమాధవి, తిరుపతి, వెంకయ్య, కాశయ్య, వెంకటేశ్వర్లు, సాంబయ్య, మురళి, వీరాంజనేయులు, నాగేశ్వరావు, అచ్యుత్‌రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళాలు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా కల్యాణ మండలం నిర్మాణానికి శనివారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేశారు. నడిగూడెంకు చెందిన రణబోతు అప్పిరెడ్డి, కనకమ్మ దంపతులు రూ.10,116, మునగాల మండలం కృష్ణానగర్‌కు చెందిన సురగాని ఉపేందర్, దుర్గ దంపతులు 60 సిమెంట్ బస్తాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండా వెంకన్న, కోశాధికారి వందనపు సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం



శబరిమలకు వెళ్తున్న మాలధారులు

మునగాల : మండలంలోని రేపాలలో గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప మాలదారుల ఇరుముడి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల సైదులు నారికేళీ గురుస్వామి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అయ్యప్ప మాలధారులు ఇరుముడిని తలపై పెట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ మహోత్సవంలో పీఠం గురుస్వామి సన్నాయిల సైదులు, గురుస్వాములు చిట్యాల మోహన్‌రెడ్డి, రావులపెంట రమేష్, పానుగోటి రంగారావు, శ్రీనివాసరెడ్డి, మాలధారులు పాల్గొనారు.

కార్మికుల గేట్ మీటింగ్

హుజూర్‌నగర్ : పట్టణంలో రైస్‌మిల్లు వర్కర్ల గేట్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్ల జీతాల ఒప్పందం, జీతాలు, అలవెన్స్ పెంపుపై చర్చించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి చింతకాయల రాము, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, యూనియన్ నాయకులు జానయ్య, పర్వతాలు, సైదులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి మూలమూర్తులకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరుడ వాహన సేవ నిర్వహించారు. పూజారులు, ఈఓ, భక్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా పుష్పార్చన..

పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో శ్రీ పుష్పయాగం, పుష్పార్చన కనుల పండువగా నిర్వహించారు. పూజారులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆరవ పాశుర తాత్పర్యం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, హరీష్‌కుమార్, కవిత, నరసింహారావు, కృష్ణప్రసాద్, ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎంపి.లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్: సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి గరుడవాహన సేవలో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్ : శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న అర్చకులు



నేరేడుచర్ల : రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శ్రీకోదండ రామాలయంలో..

నేరేడుచర్ల : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో శనివారం ఆరవ రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మెలుగు శ్రీనివాసాచార్యులు, ఉపేంద్రశర్మ, వెంకటరమణశర్మ వేదమంత్రోత్సవాల మధ్య అష్టోత్తర నామంతో పాటు తులసి దళాలతో పూజలు చేశారు. మహిళలు గోదాదేవి తిరుప్పావైని పఠించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, విజయలక్ష్మి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు నాగమాధవరావు, వెంకటరమణరావు, రమేష్, కృపాకర్, గోళ్ల శ్రీను, సత్యనారాయణ, సైదాచారి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భారతమ్మ, స్వర్ణలత, పాద్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆహారోత్సవం



నేరేడుచర్ల : దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలలో వంటకాలను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల, రామాపురం, శాంతినగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఆహారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దిర్శించర్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, ఉపాధ్యాయులు నాగవాణి, స్వాతి, మాజీద్‌బేగం, శిరీషలు.. వివిధ రకాల పిండి వంటలు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వంటి పోషకాహాలు ప్రదర్శించారు. అనంతరం ఎంఈఓ పి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు దుకాణాల్లో లభించే చాక్లెట్లు, బిస్కెట్ల వంటి చిరుతిండికి బదులు పల్లిపట్టి, నువ్వుల లడ్డూ, రాగి లడ్డూ, డ్రై ఫ్రూట్స్, పండ్లు, గుడ్లు, విరివిగా తింటే వారి పెరుగుదలకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం బట్టు మధు జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగవాణి, స్వాతి, సంధ్య, రాములు, అంజయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

677 మట్టి నమూనాల సేకరణ లక్ష్యం



రేపాలలో మట్టి నమూనాలు సేకరిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

మునగాల : యాసంగి సీజన్‌లో మండలంలోని నాలుగు క్లస్టర్ల పరిధిలో 677 మట్టి నమూనాలు సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు మండల వ్యవసాయాధికారి బుంగా రాజు తెలిపారు. శనివారం మండలంలోని రేపాల క్లస్టర్ పరిధిలో వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి ఆయన రైతుల భూముల నుంచి మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునగాల, రేపాల, నేలమర్రి, ఆకుపాముల క్లస్టర్ల పరిధిలోని గ్రామాల్లో ఈ సీజన్‌లో ఒక్కొక్క క్లస్టర్ పరిధిలో 169 నమూనాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల రైతులు తమ భూమిలోని మట్టి నమూనాల సేకరణకు వ్యవసాయ విస్తరణాధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాణోతు నాగు, మాచర్ల రమ్యతేజ, షేక్ రేష్మ, చిక్కుల భవాని, రైతులు పాల్గొన్నారు.

26న మహా పడిపూజ



కరపత్రం ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

కోదాడరూరల్ : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న మహాపడిపూజను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు బొలిశెట్టి కృష్ణయ్య కోరారు. శనివారం ఆలయ ఆవరణలో పడి పూజ మహోత్సవ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పడి పూజలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమం, సాయంత్రం స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, అయ్యప్ప భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఏదులాపురం శ్రీనివాసరావు, వంకాలయపాటి నరసయ్య, కంచుకొమ్ముల సైదులు తదితరులు ఉన్నారు.

ఇళ్ల సర్వేకు నెట్‌వర్క్ సమస్య

నడిగూడెం : మండల కేంద్రంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే నెట్‌వర్క్ సమస్యతో నత్తనడకన సాగుతోంది. ఒక్కొక్క ఇంటికి 30 నిమిషాల సమయం పడుతుందని, దీంతో యాప్‌లో వివరాల నమోదు కష్టంగా మారిందని సర్వే సిబ్బంది వెంకటేశ్వర్లు, అశోక్ శనివారం విలేకరులకు తెలిపారు. నడిగూడెంలో 1180 మంది దరఖాస్తుదారులకుగాను 270 ఇళ్లు మాత్రమే యాప్‌లో నమోదు చేశామని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి నెట్‌వర్క్‌ను వేగవంతం చేయాలని కోరుతున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని హుజూర్‌నగర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. బూరుగడ్డకు చెందిన ఇరుగు నవీన్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు యరగాని భిక్షం, నాగరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి

హుజూర్‌నగర్ : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణితంపై క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబిరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు డి.నారాయణరావు, బి.శ్రీనివాసాచారి, నిర్మలాకుమారి, శ్రీనివాస్, సురేష్, పద్మావతి, షాహినాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఎండీఆర్ స్కూల్‌లో..

హుజూర్‌నగర్ : ప్రపంచ గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని ఎండీఆర్ స్కూల్ హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎండీఆర్ స్కూల్‌లో మాథ్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : ప్రపంచానికి సంఖ్యామానమును పరిచయం చేసిన వ్యక్తి ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని ప్రధానోపాధ్యాయడు గుజ్జుల నరసింహారెడ్డి అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం చిలుకూరు మండలంలోని నారాయణపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు



చిలుకూరు : నారాయణపురంలో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మఠంపల్లి : ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మఠంపల్లిలో గల దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, అభిమానులు జయభారత్‌రెడ్డి, ఆదూరి మధుసూదన్‌రెడ్డి, జార్జిరెడ్డి, ఇన్నారెడ్డి, థామస్‌రెడ్డి, దైద రాయలు, కర్ల వెంకన్న, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో జగన్ కటౌట్ ఊరేగింపు

నేరేడుచర్ల : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి భారీ కటౌట్‌ను మేళాతాళాలతో పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం పట్టణ ప్రధాన సెంటర్‌లో ఆయన అభిమానులు ఆలక శ్రవణ్‌రెడ్డి, తాళ్లూరు సాయి, నర్సింహా, సతీష్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ జగన్ మోహన్‌రెడ్డి అభిమానులు నన్నెపంగ శ్రీనివాస్, సురసాని వెంకట్‌రెడ్డి, పొన్నం సుఖేందర్, నన్నెపంగ రాంబాబు, ఆలంపెల్లి భిక్షం, నన్నెపంగ నవీన్, నాగరాజు, రమేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు ధనపాటి రాధారెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, ఎస్‌కే నాగుల్‌మీరా, మోర్తాల నాగిరెడ్డి, కస్తాల కృష్ణయ్య, గుండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడులో..

పాలకవీడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పాలకవీడు మండల కేంద్రంలో వైఎస్ జగన్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస జగన్ అభిమానులు కసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, షేక్ షాహిద్, షేక్ అమీర్, బోగాల సుధాకర్‌రెడ్డి, షేక్ జానీ, పగడాల రమేష్, షేక్ అఫ్జల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కటౌట్‌తో ర్యాలీ నిర్వహిస్తున్న అభిమానులు



హుజూర్‌నగర్ : వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు



పాలకవీడులో కేక్ కట్ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు

ఆరోగ్య సమాజానికి ధ్యానం దోహదం

నడిగూడెం : ఆరోగ్య సమాజానికి ధ్యానం దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ప్రవీణ అన్నారు. శనివారం నడిగూడెం మండలంలోని సిరిపురంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యానంతో అద్భుత ప్రయోజనాలు

హుజూర్‌నగర్ : ధ్యానంతో అద్భుత ప్రయోజనాలు కలుగుతాయని ప్రిసెప్టర్ (ధ్యాన గురువు) పి.రామారావు, ఆయుష్ డిపార్టుమెంట్ యోగా శిక్షకులు బి.రామాంజిరెడ్డి, శివరామ ప్రసాద్, బీసీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని బృందావనంలో నిర్వహించిన ధ్యాన దినోత్సవంలో వారు మాట్లాడారు. స్థానికులు పాల్గొన్నారు.

జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో..

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి జయప్రతాప రెడ్డి గురూజీ మాట్లాడుతూ.. ధ్యానం, యోగా ప్రాముఖ్యతను వివరించారు. బ్రహ్మకుమారీ సభ్యురాలు నిర్మల విద్యార్థుల చేత మెడిటేషన్ చేయించారు. హెచ్‌ఎం జయప్రద, పీడీ జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

కోదాడ : ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత లేకుండా పోయిందని, ధ్యానంతో మానసిక ప్రశాంతత పొందవచ్చని ధ్యానం శిక్షకురాలు బీకే ధనలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బ్రహ్మ కుమారీస్ జ్ఞాన యోగ ధాన్య శిక్షణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, బ్రహ్మకుమారీలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



కోదాడ : మున్సిపల్ కమిషనర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ట్రైనర్ ధనలక్ష్మి



హుజూర్‌నగర్ : ధ్యానంపై శిక్షణ ఇస్తున్న యోగా గురువు రామారావు

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

మేళ్లచెరువు : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, విద్యుత్, తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అస్గర్ అలీ, మండల విద్యాధికారి వెంకటరెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్, ఏపీఓ శైలజ, ఏపీఎం శ్రీనివాస్, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఆయుష్మాన్ భారత్ పథకం కింద పల్లె దవాఖానాలో అందిస్తున్న 12 రకాల వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆమె మాట్లాడారు. పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్.హరినాథ్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆశా కార్యకర్తలు సైదా, లక్ష్మి, శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వర్ణ కుమారి, కొండలమ్మ, సవిత, కవిత, శకుంతల పాల్గొన్నారు.

మిట్స్‌లో ఫ్రెషర్స్ డే సందడి



నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాము, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు 36 మంది 'తేజ' విద్యార్థులు



సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో తేజ పాఠశాల నిర్వాహకులు

కోదాడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన 36 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోదాడలోని తేజ విద్యాలయం అకడమిక్ డైరెక్టర్ సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ వేణు శనివారం తెలిపారు. బాస్కెట్‌బాల్ పోటీలకు ఏడుగురు విద్యార్థులు,బ్యాడ్మింటన్ పోటీలకు ఐదుగురు, అథ్లెటిక్స్‌లో ఒకరు, ఖోఖో పోటీలకు ఇద్దరు, ఫుట్‌బాల్ పోటీలకు 17 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లాలో ఏ పాఠశాలకు దక్కని గౌరవం తమ పాఠశాలకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా వ్యాయమ ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

కళాకారుల కవాతును విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : నేరేడుచర్లలో జనవరి 27వ తేదీన నిర్వహించబోయే వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పుల కళాకారుల కవాతును విజయవంతం చేయాలని మాదిగ కళాకారుల కవాత్ ఇన్‌చార్జ్ కోట వీరన్న కోరారు. శనివారం నేరేడుచర్లలో ఇంజమూరి మల్లయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కవాతు అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు యడవల్లి చంద్రయ్య, యడవల్లి అరుణ్, వడ్లమూడి ఉపేందర్, మంద కాంతయ్య, ఇంజమూరి రాజేష్, మాతంగి వెంకటేశ్వర్లు, దూరపల్లి వెంకటేశ్వర్లు, సైదులు, బాబు, విజయ్, మధు, పున్నయ్య, గంగా, సంధ్య, రమణ ఉన్నారు.

అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



గరిడేపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు దేవదానం, సీపీఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, వి.సైదులు, పి.హుస్సేన్, శీలం శ్రీను, యోన, మురళి, వీరమల్లు, సోమయ్య గౌడ్, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, సాంబయ్య, వెంకన్న, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

మునగాల : పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మునగాల మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దైద సురేందర్, కొచ్చెర్ల భరత్, వేముల కోటేష్, కామళ్ల ప్రశాంత్, బి.నాగేష్, జి.మనోజ్, జి.సురేష్, గ్రామస్తులు వీరరాఘవరెడ్డి, పిచ్చిరెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

గరిడేపల్లి : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, జైభీమ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈమేరకు శనివారం నిరసన తెలిపి మాట్లాడారు. దేశ ప్రజలకు అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీలకర్ర రామస్వామి, నకిరేకంటి రవి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు సాక్షిగా క్షమాపణ చెప్పాలి

గరిడేపల్లి : అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొజ్జ పవన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అమిత్‌షా మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నివారించాలని కోరారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రీస్తు పుట్టుకపై ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వీపీఎం స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన క్రీస్తు పుట్టుక, తదితర ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జి.సుందరి, హెచ్‌ఎం కుసుమ, ఫాదర్ మారయ్య, కమ్యూనిటీ సిస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.